

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

ఆదివారం 22, జూన్ 2025 పేజీలు - 8


# నేడు నకిరేకల్‌కు మంత్రి శ్రీనివాసరెడ్డి రాక

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

<u>నల్గొండ జిల్లా బ్యూరో</u>

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నకరికల్ పర్యటనపై శనివారం ఆమె నకరేకల్ మినీ స్టేడియంలో ఏర్పాట్ల పై స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం తో కలిసి పర్యవేక్షించారు. సుమారు 3000 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు పంపిణీ చేయనున్న దృష్ట్యా ఈ కార్యక్రమానికి అవసరమైన వేదిక, టెంట్లు, షామియానా, తాగునీరు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. మంత్రి పర్యటన వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ మంత్రి ఆదివారం ఉదయం 11 గంటల 45 నిమిషాలకు నకిరేకల్ చేరుకొని మినీ స్టేడియం లో నిర్వహించే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరు అవుతారని, అనంతరం 2 గంటలకు నకిరేకల్ నుండి బయలుదేరి హైదరాబాద్ వెళ్తారని ఆమె తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రి నకిరేకల్ పర్యటన దృష్ట్యా నియోజకవర్గంలోని ఆయా మండలాల తహాశీల్దార్లు, ఎంపిడివోలు, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్, ఇతర సంబంధిత అధికారులందరూ వారి వారి విధులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం




మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమ విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ంవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, నకిరేకల్ తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ తదితరులు ఉన్నారు.



# యోగాను జీవన విధానంగా మార్చుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



<u>నల్గొండ జిల్లా బ్యూరో</u>

యోగాను జీవన విధానంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. 11 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న ఎం.వి.ఆర్ కాన్సెప్ట్ పాఠశాలలో ఆయుష్ శాఖ, జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ, పతంజలి యోగ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక స్థిరత్వాన్నిసాధించవచ్చని, దీనికి తోడుగా సాత్విక ఆహారం, మంచి అలవాట్లతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. మిగతా 7లో

## ఇందిరమ్మ ఇల్లు భూమి పూజలో పాల్గొన్న కుందూరు వెంకట్ రెడ్డి

8లో

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం యోగ దినచర్యలో భాగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రజలు తమ దినచర్యలలో యోగాను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలోని గార్డెన్‌లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగాలో పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఒత్తిడిలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకి యోగ సాధన ఉపశమనంలా ఉంటుందని, ప్రతి రోజు యోగ సాధన ద్వారా ఒత్తిడి దూరమవుతుందని, దీర్ఘకాళిక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందన్నారు. ప్రజలందరికి యోగా డే శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు మానసిక ఒత్తిడి వల్ల బిపి, షుగర్, థైరాయిడ్, అస్తమా లాంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు నిత్యం యోగ, ధాన్యం చేయాలని సూచించారు. ప్రతి రోజు క్రమం తప్పకుండ యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, రోగనిరోధక శక్తి పెరిగి అనారోగ్య సమస్యలని ఆధిగమించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ పి చంద్రశేఖర్, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ రామకృష్ణ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కుమార్, కరుణాకర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ముగిసిన రెవెన్యూ సదస్సులు..

## జిల్లాలో 44,741 దరఖాస్తులు.. : జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన భూ-భారతి రెవెన్యూ సదస్సులు నిన్నటితో ముగిసాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 18 రోజులపాటు గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుకు రైతులు, ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని జిల్లాలో 22 మండలాల్లోని 268 రెవెన్యూ గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులలో 44,741 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వివరించారు. దీనిలో ముఖ్యంగా మిస్సింగ్ సర్వే నంబర్‌కు 9,032, ఇతరములకు 27,430 వచ్చాయని తెలిపారు. భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు ఈ రెవెన్యూ సదస్సులో తమ దరఖాస్తులు అందజేశారని, దరఖాస్తుల పరిశీలన కొరకు శనివారం నుండి ఆగష్టు 15 వరకు అన్ని గ్రామాలకు రెవెన్యూ అధికారులు పర్యటించి సమస్యలను అక్కడికి అక్కడే పరిష్కరిస్తారని మిగిలిన దరఖాస్తులను రైతుల వద్ద ఉన్న భూమి యొక్క డాక్యుమెంట్లను క్షేత్ర పరిశీలన చేసి పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్: యోగా వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎంఈవో వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు పలు యోగసనాలను ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో కెజీబివీ ఎస్‌వో ప్రసన్న,ఉపాధ్యాయులు,యోగ శిక్షకులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను సన్మానించిన ఇంజ మహేష్ మాదిగ



రాజపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఇంజ మహేష్ మాదిగ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో, ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపల్లి సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి

# దాతల తోడ్పాటు అభినందనీయం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు దాతలు తోడ్పాటు అందించడం అభినందనీయమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో చదువుకున్న ఎందరో పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ తోడ్పాటు అందిస్తున్నారని ఈ పాఠశాలలో సుదీర్ఘ కాలం ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన తాడూరు కృపాకర్ రెడ్డి జ్ఞాపకార్థం తాడూరు మనోరంజన్ రెడ్డి దాతగా సుమారు రెండున్నర లక్షలు ఇచ్చి ముఖద్వారం ఏర్పాటు చేశారని అన్నారు. నిర్మాణ దాత మనోరంజన్ రెడ్డి ద్వారాన్ని ప్రారంభించారు. అనంతరం గత పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రామారావు, వివిధ పార్టీల నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుండగోని రామచంద్రు, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, రెడ్ క్రాస్ ప్రతినిధులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, చేతరాశి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

### టాటా ఏసీ ఆటో డ్రైవర్ పై కేసు నమోదు



చండూరు, మేజర్‌న్యూస్ : శనివారం ఉదయం అందాజా 9 గంటల సమయంలో మండల పరిధి లోని కొండాపురం గ్రామంలో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా టిఎస్ 30 టి 7478 ఆటోలో తరలిస్తున్న కునుసోత్ కృష్ణ, బొల్లేపల్లి గ్రామం, భువనగిరి మండ లానికి చెందిన వ్యక్తిని పట్టుబడి చేసి అతని ఆటో ఉన్న ఐదు క్వింటలా బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేయనైనది. యస్.ఐ. వెంకన్న గౌడ్ తెలిపారు.

# 23, 24 తేదీలలో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి

### డబ్బికార్ మల్లేష్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఈనెల 23 24 తేదీలలో మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లిలో ఎస్ఎన్‌డి ఫంక్షన్ హాల్లో సిపిఎం నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాజకీయ శిక్షణ తరగతులకు నియోజకవర్గంలోని జిల్లా, మండల, పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి కార్యకర్తల్లో రాజకీయ చైతన్యం తీసుకురానున్నట్లు తెలిపారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని, గ్రామాలలో ఎర్రజెండా ప్రతినిధులు గెలిచే విధంగా గ్రామంలో కార్యకర్తల కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సత్తా చాటే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, పాపి రెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా శిక్షణా కోర్సులు





హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కంప్యూటర్, ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్, బ్యూటిషయన్,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వంటి ఒకేషనల్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమి సంస్థ డైరక్టర్ అనూష రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచం కంప్యూటర్‌తో ముడి ఉందని నిరుద్యోగ యువతీ యువకులు, విద్యార్థులు కంప్యూటర్ కోర్సులు నేర్చుకోవడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమి సంస్థ ద్వారా అందించేవివిధ రకాల శిక్షణా కోర్సులు.

***కంప్యూటర్ కోర్సులు :***

ఎంఎస్ ఆఫీస్, డిసిఏ, డిటిపి, పిజిడిసిఏ, ఫోటోషాప్, పేజ్‌మేకర్, ట్యాలీ, తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ వంటి కోర్సులు.

***ఆర్ట్ అండ్ క్రాఫ్ట్***

ఈ కోర్సు నందు ఫ్రీ హ్యాండ్ డ్రాయింగ్, మోడల్ డ్రాయింగ్, మెమోరీ డ్రాయింగ్, నేచర్ డ్రాయింగ్, లైఫ్ పెయింటింగ్, జియోమెట్రికల్ డ్రాయింగ్, డెకరేటీవ్ డ్రాయింగ్, ప్యాట్రన్ డిజైన్ వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వబడును.

***కోర్సుల్లో శిక్షణా పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల అందచేత***

***– సంస్థ డైరక్టర్ అనూష రెడ్డి***

తమ ఎడ్యుకేషనల్ అకాడమి సంస్థ వివిధ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు కలిగిన జవహర్‌లాల్ నెహ్రూ యూత్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సంస్థ ద్వారా సర్టిఫికెట్ ద్వారా అందచేయబడుతుందని సంస్థ డైరక్టర్ అనూష రెడ్డి తెలిపారు.

# హెూమం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు సెలవు దినం కావడంతో స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ధర్మ దర్శనానికి మూడు గంటలు, ప్రత్యేక దర్శనానికి గంటన్నర సమయం పడుతుంది. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు, కళ్యాణంతో పాటు, సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి తొమ్మిది గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన

# ప్రపంచ యోగా దినోత్సవం

భువనగిరి జిల్లా బ్యూరో



ఆరోగ్యకరమైన జీవితం జీవించాలంటే ప్రధాన సూత్రం యోగ అని, శరీరానికి, మనస్సుకి శక్తినిచ్చేదే యోగా అని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జిల్లా ఆరోగ్యం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఇందుకోసం యోగ ఎంతగానో దోహదపడుతుందన్నారు. జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగను ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. నిత్యజీవితంలో ప్రతీ ఒక్కరు విధిగా యోగను అలవాటు చేసుకోవాలని దానివల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు. యోగ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని యోగ ఆసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి.. ఏకాగ్రత, రోగనిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు.అనేక శారీరక,ఆరోగ్య ప్రయోజనాలను అందించే యోగ అందరి జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని వయస్సుతో సంబంధం లేకుండ ప్రతీ ఒక్కరు. యోగ కోసం రోజులో కొంత సమయం కేటాయించాలిసిన అవసరం తప్పకుండ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి,జిల్లా వైద్య అధికారి మనోహర్, యువజన యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజనేయులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో పిఎంశ్రీ తెలంగాణ ఆదర్శ



పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి విద్యార్థులకు యోగా గొప్పతనాన్ని తెలుపుతూ జీవతంలో యోగ నేర్చుకోవడం వలన మానసికంగా, శారీరకంగా వృద్ధి చెందడమే కాకుండా సర్వతోముఖావృద్ధి సాధించవచ్చున్నారు. పూర్వికుల నుండి వారసత్వంగా వచ్చిందని అధ్యాపకులు నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**చింతలపాలెం :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో నారపరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు యోగా ఎంతగానో సహాయపడుతుందని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణరావు,శ్రీనివాసచారి, శ్రీను, సురేష్, పద్మావతి, సురేస్, షాహీన్‌భేగం, సరిత, విజయ, నాగయ్య పాల్గొన్నారు.

**సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రతిరోజు యోగా సాధన ద్వారా మానసిక ధృడత్వం, మంచి ఆరోగ్యం కలుగుతుందని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం, డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో కలిసి యోగా చేసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసులు విధి అంటే కఠినమైన విధులు అనే భావన ఉన్నది, సిబ్బంది ఒత్తిడి లేకుండా పని చేస్తే ఎలాంటి విధులైనా ఆనందంగా చేయవచ్చున్నారు. ఈ ఒత్తిడిని అధిగమించడం కోసం యోగా చేయాలని సిబ్బందికి సూచించారు. దీని వల్ల మనస్సు నిశ్చలంగా ఉంటుంది, స్వేచ్ఛా అనుభూతి కలుగుతుందన్నారు. మంచి మానసిక, శారీరక ఆరోగ్యం కోసం యోగా చాలా తోడ్పాటు అవుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ యోగ చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యువత మేలుకొని డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ మంచి నిశ్చలమైన స్థితి కోసం, ఏకాగ్రత కోసం, వ్యసనాల నుండి బయటపడడం కోసం యోగ చేయాలని తద్వారా దృఢమైన సమాజం నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.




శాంతియుత సమాజ నిర్మాణంలో పోలీసులు నిత్యం కృషి చేస్తున్నారన్నారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తామని తెలిపారు. విశ్రాంతి సమయంలో సిబ్బంది కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డిఎస్పీ నరసింహచారి, సిఐలు రాజశేఖర్, శివకుమార్, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్సైలు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, మహేష్, ఎస్సైలు సాయిరాం, సైదులు, ఏడుకొండలు, మహేశ్వర్, మౌనిక, నీలిమ, సిబ్బంది పాల్గొన్నారు.

**బీబీనగర్ :** క్రమం తప్పకుండా యోగ చేయడం వలన మానసిక ఉల్లాసం మనసుకు




ప్రశాంతతా కలుగుతుందని లిటిల్‌బడ్స్ హైస్కూల్ కరెస్పాండంట్ మల్లగారి శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని లిటిల్‌బడ్స్ హైస్కూల్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈకార్యక్రమానికి నేచర్‌క్యూర్ హస్పిటల్ అధినేత కార్తిక్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ వలన దేహశుద్ధి, ఆత్మశుద్ధి కలిగి సంపూర్ణ ఆరోగ్యంతో పాటూ రోజువారి దినచర్యలు ఉల్లాసంగా, ఉత్సహంగా ఉంటారని తెలిపారు.నిత్యం చేసే సూర్యనమస్కారాలు శరీరాన్ని దృఢపరుస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగ సాధన చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నేచర్‌క్యూర్ హస్పిటల్ అధినేత కార్తిక్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ కాశీవిశ్వనాథ్,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని



ఫాతిమా హైస్కూల్లో పోలీసుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ సిఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, ఐలయ్య, స్కూల్ ప్రిన్సిపల్ రాము, అంటోని, పోలీస్ సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నకలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : వ్యాపారులు ఎవరైనా నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మినట్లయితే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలో గల జయ లక్ష్మి ఫెర్టిలైజర్ షాపులో విత్తనాలను తనిఖీ చేశారు.స్టాక్ రిజిస్టర్స్, స్టాక్‌ను తనిఖీ చేశారు. లైసన్స్ లేకుండా విత్తన వ్యాపారం చేయవద్దన్నారు. రైతులు లైసన్స్ కలిగిన దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.కార్యక్రమంలో ఏవో షేక్ జావేద్ పాల్గొన్నారు.

# భారతదేశానికి ఆదివాసి బంజారాలే మూలవాసులు

## ఎస్టీ సెల్ రాష్ట్రకోఆర్డినేటర్ కోటియా నాయక్

చివ్వెంల, మేజర్‌న్యూస్ : 15వేల సంవత్సరాల క్రితమే భారతదేశానికి ఆదివాసి బంజారాలే మూలవాసులుగా పరిగణించబడ్డారని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోటియా నాయక్ భూక్యా, మార్కెట్ కమిటి డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్‌లు అన్నారు. శనివారం సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 24, 25, 26 తేదీల్లో జిల్లా కేంద్రంలోని రాజబహదూర్ వెంకట్రామిరెడ్డి వసతి గృహం (రెడ్డి హాస్టల్)లో నిర్వహించే ఆదివాసి బంజారాల శిక్షణ శిభిరంను విజయవంతం చేయాలని కోరారు. శిక్షణ శిభిరానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజ్, ట్రైకార్ కార్పోరేషన్ తేజావత్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గిరిజన నేతలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నలుమూలల నుండి ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ శిభిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లూనావత్ పాండు నాయక్, మాజీ జడ్‌పిటిసి జాటోత్ రాజేష్ నాయక్, మాజీ ఎంపిటిసిలు నాగు నాయక్, నాగమణి, చత్రునాయక్, మాజీ కౌన్సిలర్ కమల చంద్రునాయక్, నాగు నాయక్, లచ్చు వెంకన్న నాయక్, సోమ్లా నాయక్, మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన పొట్టోళ్ల శ్యామ్ గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్: మండలంలోని రాఘవాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన లబ్దిదారులతో కలిసి శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ పాల్గొని ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ లబ్దిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న 5లక్షల ఆర్థిక సహాయం పొందాలని అన్నారు.ఏండ్ల తరబడి ఎదురు చూసిన నిరుపేదల కల నెరవేరిందన,ప్రజా ప్రభుత్వం ఇళ్లు లేని ప్రతీ పేద కుటంబానికి ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని తెలిపారు.ఆర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు ఆగమయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాణి, మాజీ సర్పంచ్ రక్తని స్వప్నకృష్ణ,మాజీ ఉప సర్పంచ్ అంబటి చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు సిద్దగోని శ్రీకాంత్ గౌడ్,బంగారు వెంకట్‌స్వామి, పాండు, సిద్దగోని పాండు,యాదగిరి,బుయ్య సంతోష్ గౌడ్,తుర్పునూరి రవి గౌడ్, మల్లేష్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని జన చైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పార సాయి, ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని శ్వేత హాస్పటల్‌లో ఓ మహిళకు ఓపాజిటివ్ రక్తం అత్యవసరం కాగా కొత్తపెల్లి ముత్తయ్య ట్రస్ట్ వారిని సంప్రదించడంతో ట్రస్ట్ వారు ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ దాత సతీష్‌తో మాట్లాడి మహిళకు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతు లైన ప్రతి ఒక్కరు సంవత్సరానికి రెండుమూడు సార్లు రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చున్నారు. రక్తదానం చేసిన సతీష్‌ను వారు అభినందించారు.

# నిజమైన పేద వాళ్లకు న్యాయం జరగడం లేదు

## గూడూరు నారాయణరెడ్డి




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని పాత గుండ్లపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో కర్రె ప్రవీణ్ సభా అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా గ్రామ గ్రామాన, పట్టణాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. లబ్ధిదారులకు పథకాలు ఆదుతున్నాయా లేదా, ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేస్తున్నాయా లేదా ప్రజా స్పందన కోసం రచ్చబండ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల, పెన్షన్‌ల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుంది. డబ్బున్న వాళ్లకి మరి కాంగ్రెస్ కార్యకర్తలకి ఇందిరమ్మలలో కేటాయిస్తున్నారు. నిజమైన పేద వాళ్లకు న్యాయం జరగడం లేదు. 60 గజాల ఇందిరమ్మ ఇల్లు కట్టాలంటే తాపీ మేస్త్రి 3 లక్షల రూపాయల ఖర్చవుతుంది. 100 గజాల ఇల్లు కట్టాలన్నా కూడా మూడు 3 ఖర్చు అయితుంది. దీని ద్వారా లబ్ధిదారుల నష్టపోతున్నాడు. కావున 100 గజాల ప్లాట్లు ఇల్లు కట్టినా కూడా అభ్యంతరం వ్యక్తం చేయకుండా 60 గజాలకి ఇచ్చేటువంటి ఐదు లక్షల రూపాయలు సాంక్షన్ చేయాలి. ఇట్టి పథకంలో కేంద్రం ఒక యూనిట్‌కి 275000 చెల్లిస్తుంది. తెలంగాణ మొత్తం 2 లక్షల కేంద్రం మంజూరు చేసింది. గౌరవ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ప్రజల పైన పాలన కంటే తనకు లగ్జరీ సోకులు ఎక్కువ అయినయి. అయినా తక్కువ కాలంలోనే అక్రమంగా ఆస్తులను కూడ బెడుతున్నాడు. మొన్నటి మొన్న బర్త్‌డే ఫంక్షన్‌లో రెండున్నర కోట్లు చేసే కారు కొని తన కూతురు గిఫ్ట్ ఇచ్చిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మరి మీ కుటుంబం చేసిన వ్యాపారాలు, వ్యాపార రహస్యాలు ఆలేరు యువతకు చెప్తే వాళ్లు కూడా అలానే ఆర్థిక అభివృద్ధి పొందుతారు. మీ అక్రమ సంపాదనకు కుటుంబ సభ్యుల పేర్లు వాడుకోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా సోషల్ మీడియా డబ్బా తగ్గించి నిన్ను ఎన్నుకున్న ఈ ఆలేరు ప్రజలకు న్యాయం చేయాలని లేని పక్షంలో గ్రామాల్లో కూడా మీరు తిరిగే పరిస్థితి ఉండదని హెచ్చరిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యదర్శికాదూరి అచ్చయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు మందోజు నరేష్, జిల్లా భానుచందర్, కార్యదర్శి ఆవుల సత్యనారాయణ, దొమ్మాట ప్రభాకర్, పలుగుల సురేష్, సీనియర్ నాయకులు నల్ల వెంకటరెడ్డి, బంధారపు మల్లేష్ గౌడ్, బొమ్మగాని రాజమణి, బెల్దే అశోక్, నల్ల వాసుదేవ రెడ్డి, దొమ్మాట నరేష్ బోడ బుచ్చిబాబు, సుధాగాని శివ, శివరాత్రి వంశీ, నవీన్, బండ కింది సాయి, బొమ్మ నరేష్, ఉమా మహేష్, మెరుగు శ్రీకాంత్, భోగా అజయ్, సంద ప్రవీణ్, కాలూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



**భువనగిరి జిల్లా బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 20వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ రామలింగం వివిధ వార్డులలో పర్యటించి ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది. వార్డు వార్డులో అనగా వార్డు నెం.6, 9, 25, 31లలో యందు తడి చెప్తా అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి మరియు పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా వివరించడం జరిగింది. ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం, నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెత్తాచెదారమును శుభ్రం చేయడం జరుగుతుంది. దోమల నివారణకై నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు, ఇతర పరిసరాలలో ఉన్నటువంటి నీటిని శుభ్రం చేయడం జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలురు కళాశాల యందు మెప్మా వారి ఆధ్వర్యంలో సుమారు 18 ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేసి, కౌంటర్‌కు ఒక ప్రత్యేకత ఉండే విధంగా మహిళా సంఘాల వారు ఉత్పత్తి చేసే వివిధ రకాల తిను బండారములతో మరియు తెలంగాణకు సంబంధించిన అన్ని రకాల వంటలను ఫుడ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇటి కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, రెవెన్యూ అధికారి, శానిటరి ఇన్స్‌పెక్టర్, ఇన్చార్జ్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, ఇంచార్జి టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్, కమ్యూనిటి ఆర్గనైజర్, మహిళలు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# రావమ్మా.. చినుకమ్మా...

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః వరుణ దేవా కరుణించు.. వర్షాలు సమృద్ధిగా కురిపించి ఆదుకో.. అంటూ ప్రజలు కప్పలకు జలాభిషేకాలు.. దేవాలయాల్లో పూజలు చేస్తున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామంలోని కొందరు మహిళా రైతులు వరుణ దేవా



కరుణించు వర్షాలు కురిపించు నీళ్లతో నిండిన బిందెల చుట్టూ చప్పట్లతో తిరుగుతూ వర్షాలు కురిపించు దేవుడా అంటూ దేవుని ప్రార్థిస్తూ పాటలు పాడుతూ కప్పలకు జలాభిషేకాలు చేశారు. ఈసారి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు సైతం చెప్పడంతో అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు తెచ్చుకోవడమే కాక పొలాలను దుక్కులు దున్ని సిద్ధం చేశారు. వర్షాలు లేక వేసిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. వరుణ దేవుడు కరుణించాలని రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాలకు బదులుగా ఎండలు దంచి కొడుతుండడంతో మరికొందరు రైతులు దుక్కులు దున్ని విత్తనాలు చల్లుకోవాలా వద్దా అన్న అయోమయానికి గురవుతున్నారు. ముందస్తు విత్తిన విత్తనాలు మొలకెత్తక పోవడంతో మరోసారి విత్తనాలు కొనుగోలు చేసి దుక్కులు దున్నుకుని విత్తుకున్నారు. దీంతో పెట్టుబడులు మరింత తలకు మించిన భారంగా మారడంతో ఆవేదన చెందుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన



నిడమనూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు స్థానిక నాయకులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో వెంకటేశం, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యంలు మండల పరిధిలోని బంకాపురం గ్రామంలో పలు లబ్ధిదారుల గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ఉన్నం సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజలు సొంత ఇండ్లలో నివసించాలన్న కోరికను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బంకాపురం మాజీ సర్పంచ్ ఉన్నం శోభా సత్యనారాయణ, ఉన్నం పెద్ద వెంకటేశ్వర్లు, నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్, చర్క శ్రీను, శ్రీరాములు, లింగయ్య, బబ్లు, సతీష్, గిరి లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నేరాలు అరికట్టేందుకే సీసీ కెమెరాలు ఏర్పాటు

# సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతల సహకారం అభినందనీయం

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



సీసీ కెమెరాలు ప్రారంభించి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : నేరాలను పసిగట్టి వాటిని అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహద పడతాయని, ఒక్కొక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి అన్నారు. కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణం మొత్తంలో దాతల సహకారంతో 27 లక్షల తో ఏర్పాటు చేసిన 73 సీసీ కెమెరాలు కంట్రోల్ రూమ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావడం సహకరించడం అభినందనీయమని అన్నారు. నేడు అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని శాంతిభద్రతలను కాపాడాలని పోలీసులకు సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ నరసింహం మాట్లాడుతూ నేరాలు చేసిన నేరస్థం పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, కోదాడ పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేసిన పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సిఐలు శివ శంకర్ నాయక్, రజితా రెడ్డి, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని వెంకటరత్నం బాబు, డాక్టర్ అందరు సత్యం డాక్టర్ జాస్తి సుబ్బారావు, నీలా సత్యనారాయణ, నాగ బండి రంగా, భారత్ రెడ్డి తుపార్టు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాద్గార్‌పల్లిలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి.వెంకట రత్నం ఆధ్వర్యంలో" అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మిర్యాలగూడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి,ఎంపీడీఓ శేష గిరి శర్మ యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ, నిత్యం యోగా చేయడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడడంతో పాటు జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెరుగుతుందని, ఈ సందర్భంగా యోగ పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించి, నిత్యం సాధన చేయిస్తున్న పి.డి.వెంకట రత్నంను, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎల్‌పిఓ రాఘవరావు ఎంపిఓ రమేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ విజయ్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

**చండూర్ :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల బంగారుగడ్డలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి బండారు యాదగిరి హాజరై విద్యార్థులు తమ తమ నిత్యజీవితంలో యోగాని భాగంగా చేసుకుంటే అద్భుత ఫలితాలు ఉంటాయని, ఆరోగ్యంగా ఉండడమే కాకుండా చదువుపై మంచి ఏకాగ్రత ఏర్పడుతుందని తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని, అదేవిధంగా యోగ ప్రాచీన భారతదేశంలో అభివృద్ధి చేసిన ఒక ప్రక్రియ అని, ఇది నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అవలంబించడం మన భారతదేశానికి మనకు గర్వకారణమని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు గడ్డ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.రామలింగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి కోటి, యోగా టీచర్ తులసి, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొనినారు.

**హాలియా :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామడుగులో అంతర్జాతీయ



యోగా దినోత్సవం విద్యార్థులు ఉపాధ్యాయులు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా చేయడం వలన శారీరకమంగా, మానసికంగా ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయి అనే విషయాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు చాలా చక్కగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట మధుసూదన్ ఉపాధ్యాయులు మద్దెల ప్రసాద్, శ్రీనివాస్ కే.అఖిల పాల్గొన్నారు.

**హాలియా :** స్థానిక హాలియా మున్సిపాలిటీ టైం పాఠశాలలో అంతర్జాతీయ యోగా



దినోత్సవ సంబరాలను పాఠశాల డైరెక్టర్లు మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటిరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు యోగాసనాల్లో భాగంగా 12 యోగాసనాలు ప్రదర్శించారు సూర్య నమస్కారాల్లో భాగంగా పద్మాసనం, సుఖాసనం, వజ్రాసనం, వృక్షాసనం, భుజంగాసనం, ధనురాసనం, చక్రాసనం, హస్తపాదాసనం, సిద్ధాసనం, వలాసనం, త్రికోణాసనం, పర్వతాసనం, మొదలైన ఆసనాలు, విద్యార్థులచే చాలా చక్కగా ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ వర్ష మాట్లాడుతూ ఈ యోగాసనాల వల్ల విద్యార్థులలో శారీరక మానసిక దృఢత్వాన్ని పెంచుకోవడానికి దోహదపడే ఉపయోగాలు ఉన్నాయని మరియు ప్రతినిత్యం ఇలాంటి యోగాసనాలు చేయటం వల్ల జ్ఞాపకశక్తి మెరుగవుతుంది, పిల్లలు పరిపూర్ణ ఆరోగ్యం గా తయారవ్వడానికి ఆస్కారం ఉంటుంది. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలు జ్ఞాపకశక్తి మెరుగవుతూ చక్కని విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

**కోదాడ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం కోదాడ నియోజకవర్గ




యోగాలో పాల్గొన్న డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, సిఐ రజిత రెడ్డి



కిట్స్‌లో జరిగిన యోగ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు ప్రముఖులు



వెస్ట్ జోన్ వాకర్స్ ఆధ్వర్యంలో యోగా చేస్తున్న వాకర్స్


వ్యాప్తంగా వాడవాడలా ప్రజలు జరిపారు. కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ యోగ గురువు గురూజీ ప్రతాప్ మహారాజ్ పాల్గొని యోగ ఆవశ్యకతను విద్యార్థులకు విద్యార్థినులకు, విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా డిఎస్పి శ్రీధర్ రెడ్డి, గ్రామీణ సీఐ రజిత రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బందికి సిసి రెడ్డి విద్యాలయంలో యోగాసనాలు నిర్వహించారు. స్థానిక కోర్టు వద్ద నిర్వహించిన యోగాసనాలలో జడ్జి సురేష్‌తో పాటు సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో పాఠశాలలో యోగా వేడుకలు నిర్వహించారు.

**మోత్కూర్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు చాడ మంజుల ఆధ్వర్యంలో శ్రీ విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో యోగ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ మార్గాన్ని అనుసరించవలసిన అవసరం ఉందని, యోగా వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు ఈ సందర్భంగా యోగా గురూజి లక్ష్మయ్య గౌడ్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరుశ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రోగ్రామ్ ఇన్చార్జ్ పోచం సోమయ్య, పట్టణ నాయకులు సజ్జనం మనోహర్, చేకూరి మల్లేశం, పట్టణ ఉపాధ్యక్షులు



కందుకూరి ప్రకాష్, కొత్తకొండ ఉషారాణి ,మధు సోమేశ్వరి, ప్రధాన కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ, పట్టణకార్యదర్శులు తీగల శ్రీధర్ గౌడ్, వంగాల శ్రీను, బీసు మధు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** యోగ సాధన మానసిక, శారీరక ఆరోగ్యానికి మార్గం చూపుతుందని




ది మాల్ రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ వీరేశం అన్నారు. శనివారం యోగా డే దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. ఉపాధ్యాయులు, పీఈటి రమేష్, చెక్కల శంకర్, సత్యనారాయణ, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

**భువనగిరి జిల్లా బ్యూరో**



వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6 గంటలకు స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని "ఓం శాంతి " నిలయంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాను సార ప్రకారంగా అంతర్జాతీయ యోగా డే సందర్భంగా యోగ కార్యక్రమము దిగ్విజయంగా జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఓంశాంతి నిర్వాహకులు "అక్కయ్య" "రామేశ్వర్ అన్నయ్య" మరియు యోగ బోధకుడు" శ్రీనివాస్ అన్నయ్య" క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్ ట్రెజరర్ కొడితాల కరుణాసాగర్ వైస్ ప్రెసిడెంట్ పద్మాల ప్రభాకర్ మాజీ ట్రెజరర్ సోమ బనారస్ మరియు యోగా సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది. ఓం శాంతి నిర్వాహకులకు సన్మానం చేయడం జరిగింది.

**నేరేడుచర్ల :** స్థానిక పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ




యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగసనాలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు మాట్లాడుతూ ప్రపంచానికి భారత్ అందించిన గొప్పవరం యోగా అన్నారు. యోగా ద్వారా శరీరం మనసు సమన్వయం సాధించి ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు,సైదులు, రషీద్‌ఖాన్, మాధవి, జానకిరాములు, మాధవి, నర్సింహారావు, కెవిరావు, అన్నపూర్ణ, నాగమణి, జికోజి, జానయ్య, భానుమతి, వెంకటరెడ్డి,బాలు,రామ్మూర్తి, శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాసరావు,లాల్‌సాహెబ్, సరస్వతీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

నల్గొండ జిల్లా బ్యూరో



ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ సిద్ధాంతకర్త 14వ వర్ధంతిని నల్గొండ పట్టణ కేంద్రంలో శనివారం ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుదుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర 1956లో కలయిక నుంచి విభేదించినటువంటి గొప్ప సిద్ధాంతవాది తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అన్ని విద్యాలయాల్లో విశ్వవిద్యాలయాలు అన్ని తెలంగాణ రాష్ట్రంలో తిరిగి బావ వ్యాప్తి చెందినటువంటి వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణకు చిన్న రాష్ట్రాలు ఏర్పడితే సామాజిక తెలంగాణ వస్తుందని ఆకాంక్షించిన గొప్ప నాయకుడు వారు నిధులు నియామకాలు నీళ్లు దోపిడీ గురించి క్లుప్తంగా వివరించినటువంటి గొప్ప నాయకుడు వారి ఆశయ సాధన సిద్ధించేంతవరకు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని నల్గొండ బీసీ సంక్షేమ సంఘం నుండి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న, గద్దె నాగరాజు, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, అంబటి శివ, హరి యాదవ్, జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ



జయశంకర్ తెలంగాణ కోసం చేసిన త్యాగం, తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది. జయశంకర్ కేవలం ఒక విద్యావేత్త మాత్రమే కాదు, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడు కూడా ఆయన తెలంగాణ రాష్ట్రం సాధించాలనే దృఢ సంకల్పంతో ఎన్నో సంవత్సరాలు కృషి చేశారు. తెలంగాణ ప్రజలందరిలో చైతన్యం నింపి, ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. ఆయన జీవితం మనందరికీ ఒక స్ఫూర్తి అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడానికి మనమంతా కలిసి పనిచేయాలి అన్నారు. జయశంకర్ స్ఫూర్తితో మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



**నందికొండ :** నందికొండ సాగర్ హిల్ కాలనీ గ్రంథాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రమేష్ జి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ కోసం చేసిన త్యాగం తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, ఆయన కేవలం ఒక విద్యావేత్త మాత్రమే కాదు తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడు కూడా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించాలనే దృఢ సంకల్పంతో ఎన్నో సంవత్సరాలు ఆయన కృషి చేశారని తెలంగాణ ప్రజలందరిలో చైతన్యం నింపి ఉద్యమాన్ని ముందుకు నడిపించారని ఆయన జీవితం మనందరికీ ఒక స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హిరేకర్ రమేష్ జి, భూష రాజుల కృష్ణ, చంద్రమౌళి నాయక్, వీరయ్య, లక్ష్మణ్ నాయక్, ఎస్సీ నాయకులు ఆదాసు విక్రం, పి సత్యనారాయణ, గాజుల రాము, గోవింద్, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



**హాలియా :** తెలంగాణ జాతి పితగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే బతుకంతా గడిపిన ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకల సందర్భంగా స్మరించుకుంటూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలపై జయశంకర్ విద్యార్థి దశ నుంచి పోరాటంచేశారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలో నుంచి సమరశీల ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చారు. ఎవరు మాట్లాడటానికి సాహసించని సమయంలో 1954లో విశాలాంధ్ర ప్రతిపాదనను గట్టిగా వ్యతిరేకించిన ధీశాలి ప్రొఫెసర్ జయశంకర్. ఈ సందర్భంగా హాలియా టౌన్‌లోని అమరవీరుల స్థూపం దగ్గర ఘనంగా అనుముల మండలం అధ్యక్షులు కురాకుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హాలియా టౌన్ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ దూరపల్లి వెంకన్న, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మార్కెట్ మాజీ డైరెక్టర్ సురభి రాంబాబు, 11వ వార్డు మాజీ కౌన్సిలర్ వర్ర వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ ఉరవకొండ వెంకటయ్య, యూత్ అధ్యక్షులు సైదాచారి, బొమ్మిశెట్టి ఆంజనేయులు కాశయ్య,పేరూరు మాజీ సర్పంచ్ నాగరాజు, వెంకటరెడ్డి, రాము నాయక్, చాపల సైదులు, దుర్గారావు, రావులలింగయ్య, రావులపాటి ఎల్లయ్య, సీకె.రమేష్, నాగరాజు, రాంబాబు, రమణయ్య, ఈదయ్య, బుర్రి మొగులయ్య, జానకిరాములు, శేఖర్, శ్రీను, మల్లికార్జున్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** ప్రత్యేక తెలంగాణ సాధన స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ అని



బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం పట్టణంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ కలలు కన్న సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ ఏర్పాటు చేసుకోవడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఆకారపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సుందరయ్య, కొమ్రరాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, చందమల్ల నవీన్, మచ్చ సందీప్, నల్లగొండ లింగయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# తడిపొడి చెత్త పై వార్డు ప్రజలకు అవగాహన



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : వందరోజుల పచ్చదనం పరిశుభ్రత ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని 1 నుండి 8 వార్డులలోని ప్రజలకు మున్సిపల్ అధికారులు తడిపొడ చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ, డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అవగాహన ర్యాలీ తీసి, అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, ఎస్‌జిహెచ్ సభ్యులు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

చింతలపాలెం,మేజర్‌న్యూస్: మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ యంత్రి ఉత్త్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల నిబద్ధత గల వ్యక్తి మంత్రి ఉత్తమ్ అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి నాయకుడిగా ఎత్తిపోతల పథకాలు తీసుకవచ్చి 70 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తున్న నాయకుడు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకును తరలించవద్దంటూ

# అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని హిల్‌కాలనీలో గత 45 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కెనరా బ్యాంకును హలియాకు తరలిస్తున్నారని గత కొంత కాలంగా వస్తున్న వార్తలను నరసిస్తూ శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో హిల్‌కాలనీ లోని కెనరా బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించి బ్యాంకును తరలించవద్దంటూ మేనేజర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అఖిపక్షం నాయకులు మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా కెనరా బ్యాంకు నాగార్జునసాగర్‌లో శాఖను నిర్వహిస్తుందని ఈ శాఖలో ఎంతో మంది రైతులు, ఉద్యోగులు, పెన్షన్‌దారులు, వ్యాపారస్తుల ఖాతాలు ఉన్నాయన్నారు. గోల్డ్‌లోన్‌లు, లాకర్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు కలిగి ఉన్నారని అన్నారు. కెనరా బ్యాంకును వేరే ప్రాంతానికి తరలించడం సరియైనది కాదని, కెనరా బ్యాంకు ఉన్నచోటనే ఉంచి హలియాలో కొత్తశాఖను ప్రారంభించుకోవాలన్నారు. కెనరా బ్యాంకును తరలించి ఖాతాదారులను ఇబ్బందులకు గురిచేయవద్దని కెనరా బ్యాంకు రీజనల్ కార్యాలయంలో కూడా వినతిపత్రం అంద చేస్తామని అఖిలపక్ష నాయకులు తెలిపారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు రమేష్, ఆదాసు విక్రం,భూష రాజుల కృష్ణయ్య, లక్ష్మణ్ నాయక్, చంద్రమౌళినాయక్, వీరయ్య గారజుల రాము,సత్యనారాయణ,ఖాతాదారులు అచ్చు నాయక్, రవినాయక్, సభావత్ లక్ష్మీ, పార్వతి, నాగరాజు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు ఐక్యంగా రాజకీయాలలో ఎదగాలి



నాగార్జునసాగర్,మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి రాజకీయాలలో ఎదగాల్సిన అవసరం ఉందని నల్లగొండ జిల్లా ఆర్యవైశ్యుల సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణంలో నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సమావేశాన్ని విజయవిహార్ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, చంద్రశేఖర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం ఇవ్వాలని కోరారు. రాజకీయ పరిమాణాలను దృష్టిలో పెట్టుకుని ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ సందర్భంగా పెద్దవూర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మిట్టపల్లి శ్రీనివాస్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఆర్యవైశ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను మెమోంటో,శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య అధ్యక్షులు సాంబశివరావు, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లాని పరామర్శించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని శనివారం మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లాని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జగదీష్ రెడ్డితో బిమాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి ఉన్నారు.

# స్వర్ణగిరి శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవ

*భువనగిరి జిల్లా బ్యూరో*



అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ఈరోజు ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు నవ కలుశ పంచామృత అభిషేకాన్ని నిర్వహించారుఉదయం 5:30 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు సుగంధ భరితమైన పుష్పమాలలను పట్టు పితంబరములను మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య తీసుకోని వచ్చి శ్రీ స్వామి వారికి తోమాల సేవ మరియు మేల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామి వారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# యోగాను జీవన విధానంగా మార్చుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

యోగ వల్ల ఆరోగ్యంతో పాటు, పనిపై శ్రద్ధ కలుగుతుందని, జిల్లా యంత్రాంగం తరఫున అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు అల్పాహారం, జ్ఞానం, శారీరక శ్రమతో పాటు, మానసిక ప్రశాంతత అలవాటు చేసుకోవాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పని చేసినట్లయితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని అన్నారు. ప్రతినిత్యం వత్తిడులతో గడిపే ఉద్యోగులకు యోగ తప్పనిసరి అని, దీని ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగ విన్యాసాలను ప్రదర్శించగా, కొంతమంది చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ యోగా గురువులకు సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేశారు. ఆర్డీవో అశోక్ రెడ్డి, ఇంచార్జ సిఈఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24 న ఉచిత ధ్యాన ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపం నందు ఈనెల 24వ తేదీన మంగళవారం ఉచిత ధ్యాన ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం జరుగుతుందని నిర్వాహకులు, మాజీ కౌన్సిలర్,షిరిడి సాయిబాబా కళ్యాణ మండపం కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు తెలిపారు. పిఎస్ఎస్ఎం నిర్వాహకులు వాసు, దాచేపల్లి పద్మ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బ్రహ్మర్షి తటపర్తి వీరరాఘవరావు హజరై ధ్యానం, శ్వాస మీద ధ్యాస, ధ్యానం చేసే విధానం , ధ్యానం ప్రతినిత్యమం క్రమం తప్పకుండా చేయడం వలన కలిగే ఉపయోగాలను వివరస్తారని నాగేశ్వరరావు తెలిపారు. సమావేశంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ లక్ష్మారెడ్డి, ధ్యానులు కోదాడ బ్రహ్మం, అరుణ,శోభ, ఉపేందర్, పద్మ,నరసింహారావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : డాక్టర్ స్రవంతి







పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా పెన్ పహాడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ లో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో శనివారం నాడు యోగా దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్య సిబ్బంది ప్రజలు కు తదితరులు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ యోగ ప్రక్రియను అందరూ అనుసరించటం వలన పాటించటం వలన శరీరక మానసిక ఒత్తిడీలు తొలగిపోయి ఆరోగ్యం బాగుంటుందని తెలిపినారు ఆయుష్ వైద్యాధికారి రాంప్రసాద్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్య లభిస్తుందని, రకరకాల యోగాసనాలు వేయించి వాటి వలన మానవులకు వచ్చే సత్ఫలితాలను తెలియజేసినారు యోగ ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సూపర్వైజర్లు, ఎం పి హెచ్ ఏ స్టాఫ్, ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో ”రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది’ అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

సూర్య

22-06-2025 ఆదివారం

# మద్రాస్ పర్టిలైజర్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు


## - సేంద్రియ ఎరువులను వినియోగిద్దాం భూసారాన్ని కాపాడుదాం





నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం కాపాడడంతో పాటు రైతులకు ఎన్నో రకాల మేలు చేకూరుతుంది. శనివారం నేరడుగోమ్ము మండల కేంద్రంలోని రైతు వేదికలో మద్రాస్ పర్టిలైజర్స్ లిమిటెడ్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో "కిసాన్ సంగోష్టి పి.ఎం ప్రధామ్" కార్యక్రమంలో భాగంగా సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో రసాయన ఎరువులు వాడడం వలన భూసారం తగ్గుతుందని రాబోయే 2,3 తరాలలో రైతులకు పంట పండించడానికి యోగ్యం కాని భూమి తయారవుతుందని రైతులకు తెలియపరిచారు. సేంద్రియ ఎరువులను పూర్తిగా పశువుల పేడ, చెరువులలో లభించే నల్ల మట్టి, నట్టలతో తయారు చేసిన కంపోస్టు ఎరువులతో కలిపి రూపొందించడం జరుగుతుందని రైతులుకు తెలిపారు. భూసారాన్ని కాపాడాలి అంటే కృత్తిమ రసాయన ఎరువుల వాడకాన్ని క్రమంగా తగ్గించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కేతావత్ బాలునాయక్, మాజీ ఎంపీటీసీలు గిరి యాదయ్య గౌడ్,గడ్డం వెంకటయ్య యాదవ్, ఏడియం - మిర్యాలగూడ పి.రామరావు, టెక్నికల్ ఏ.ఓ ఎం.హేమలత, ఎం.ఏ.ఓ యాదగిరి, ఏ.ఈ.ఓలు కే.వెంకటేష్, కే.రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ఆలయంలో అభిషేక తీర్థ సంప్రోక్షణ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శనివారం ప్రధాన ఆలయంలో అభిషేక తీర్థ సంప్రోక్షణ కార్యక్రమము ప్రారంభించబడినది. ఇట్టి అభిషేక సంప్రోక్షణ తీర్థ జలాలు ధర్మదర్శనం, ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చే భక్తులపై తీర్థ సంప్రోక్షణ నిర్వహించబడుచున్నది. మరియు గర్భాలయం ముందు అఖండ హారతి కూడా భక్తులకు ఇవ్వబడుచున్నది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయని నరసింహామూర్తి, ప్రధాన అర్చకులు, ఆలయ అధికారులు, భక్తులతో పాటు పాల్గొన్నారు.

# జెగిని నరహరిని సత్కరించిన గూడూరు నారాయణరెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో బీజేపీ ఆధ్య ర్యంలో పాత గుండ్లపల్లి కరెంట్ ఆఫీస్‌లో రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి విచ్చేసి అందులో స్థానిక సమస్యలు అయినా ఇందిరమ్మ ఇల్లులు, పెన్షన్‌లు, రేషన్ కార్డ్‌లు రాని లబ్దిదారుల వినతి పత్రాలు తీసుకోని మున్సి పల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా యాదగిరి గుట్టలో 1992లో అయోధ్య రామమందిరం కోసం కరసేవకు వెళ్లిన స్థానిక కార్యకర్త అయిన జగిని నరహరిని కలిసి వారిని శాలువాతో సత్కరించి వారి ఆరోగ్య బాగోగుల అడిగి తెలుసుకున్నారు. జగిని నరహ రిని సత్కరించిన గూడూరు నారాయణరెడ్డి అనేక సంవత్సరాలుగా ఆర్‌ఎస్‌ఎస్లో పనిచేస్తూ గతంలో కర సేవకునిగా పనిచేయడమే కాకుండా హిందూ ధర్మం కోసం నిరంతరం పోరాడుతున్న పట్టణానికి చెందిన జగిని నరహరిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రజాకార్ సినిమా చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి శనివారం జిగిని నరహరి ఇంటిని సందర్శించి ఆయనను స్వయంగా సత్కరించారు జెగిని నరహరి గతంలో జరిగిన రామ మందిర నిర్మాణానికి కర సేవకునిగా ధైర్యంగా బయలుదేరి వెళ్లి కర సేవకునిగా పాల్గొన్నారు. జెగిని నరహరి కొత్త కొంతకాలంగా యాదగిరిగుట్ట ప్రాంతంతో పాటు పరిసర ప్రాంత ప్రజలలో హిందూ ధర్మం పట్ల చైతన్యం కలిగిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం పెంపొందించడం కాకుండా హిందూ ధర్మం గురించి విస్తృతంగా ప్రచార నిర్వహిస్తున్నారు అదేవిధంగా నిర్మాణం కోసం కరసేవకులుగా ఆయన ధైర్యవంతంగా వెళ్లారు ఆయన గురించి తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రజాకార్ చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి శనివారం పట్టణంలోని ఆయన ఇంటిని సందర్శించారు ఈ సందర్భంగా ఆయనను ఆయన కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి జెగిని నరహరిని శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూగిని నరహరి లాంటి వారిని దర్శంగా తీసుకోవాలని ఆయన హిందూ ధర్మ పరిరక్షణ కోసం చేసిన సేవలు ఎంతో ఆదర్శవంతమైనదని అన్నారు గుట్ట నుండి కర సేవకుడిగా రామ మందిరం నిర్మిస్తున్న ప్రాంతానికి వెళ్లడం అభినందనీయమని అన్నారు. సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అభినందించారు ఈ సందర్భంగా జెగిని నరహరి కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను అభినందించారు ఆయన వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాలలో ఎదగాలి

## - సిడీపిఓ లావణ్య కుమారి

## - కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల శక్తీకరణ అవగాహన సదస్సు



మునుగోడు, మేజర్‌న్యూస్ : బాలికలు అన్ని రంగాలలో ఎదగాలనీ సిడీపిఓ లావణ్య కుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో బాలికల శక్తీక రణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడితూ బాలికలు అన్ని రంగాలలో ఎదగడానికి అవసరమైన విద్య, ఆరోగ్యం, భద్రత, ఆత్మవిశ్వాసాన్ని అందించ డాన్ని ప్రోత్సహిస్తుందనీ సూచించారు. బాలికలు చదువుకోవాలి అనే అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. చదువుతోనే స్వయం శక్తికరణ సాధ్యం అన్నారు. బాలికలు తమ అభిప్రాయాలను బహిరంగంగా చెప్పేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. తమ జీవితం పై నిర్ణయాలు తామే తీసుకునేలా మద్దతు ఇవ్వాలి. బాలికలపై లైంగిక వేధింపులకు కఠినంగా శిక్షించబాడలన్నారు. ప్రతి బాలికకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత అవసరమన్నారు. బాలికలకు నెలసరి ఆరోగ్యం, పరిశుభ్రత గురించి అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యకాధిరారులు నర్మద, మాధురి, కెజిబీవీ ప్రిన్సిపాల్ పుష్పలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ శివేష, హెల్త్ సూపర్వైజర్ నిర్మల మేరీ, ఐసిపిఎస్ రాము, తేజస్విని, ఏఎన్‌ఎం సుష్మ, అంగన్వాడి టీచర్ లక్ష్మి, ఆశాలు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజలో పాల్గొన్న కుందూరు వెంకట్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి ఆదేశాలను సారం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంను అనుముల మండలంలోని పేరూరు, మారేపల్లి, పులిమామిడి పలు గ్రామపంచాయతీలో ఇందిరమ్మ లబ్ధిదారులకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనుముల మండల కాంగ్రెస్ పార్టీ కుందూరు వెంకట్ రెడ్డి, అనుముల మండలం ఎంపీడీవో సుజాత హాజరై కొబ్బరికాయ కొట్టి లబ్ధిదారులకు ప్రొసిడెంట్ ఆర్డర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కాకు నూరి నారాయణ గౌడ్, దేవస్థానం కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందూరు రాజేందర్ రెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ, పోశం శ్రీనివాస్, రామలింగయ్య, పాష, చవకుల రాజు, అశోక్, జానారెడ్డి, జానయ్య, సైదామ్, వినయ్, కొండల్, గంటకంపు రాజు, అస్గర్, శోభన్ బాబు,కొండయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దమనుషులు ప్రజలు అందరూ పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

***భువనగిరి జిల్లా బ్యూరో***

డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని మర్యాధపూర్వకంగా కలిసి శు భాకంక్షలు తెలియజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.